క్లుప్తంగా

ఉల్లాసంగా.. ఉత్సాహంగా



చిన్నారుల ప్రదర్శన

శ్రీకాకుళం అర్బన్: నగరంలోని గ్లోబల్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ 5వ వార్షికోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పాఠశాల ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఉమారుద్రుడికి విశేష పూజలు



శ్రీకాకుళంకల్చరల్: నగరంలోని గుడివీధిలో ఉమారుద్ర కోటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం విశేష పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆరవెల్లి శ్రీరామూర్తి, చంద్రశేఖరశర్మ ఆధ్వర్యంలో స్వామివారికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, పూజలు, విశేష హారతులు ఇచ్చారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

అందుబాటులో ఎన్నికల పరిశీలకులు

రణస్థలం: ఎచ్చెర్ల నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు తలాత్ పర్వేజ్ ఇక్బాల్ ప్రతి మంగళవారం ఉదయం 11 నుంచి 12 గంటల వరకు ప్రజలకు, ఓటర్లకు రణస్థలం ఆర్వో (తహసీల్దార్) కార్యాలయంలో అందుబాటులో ఉంటారని ఆర్వో ఎస్.వి.లక్ష్మణమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల సమాచారం, ఫిర్యాదులను 90323 38136 నంబరుకు తెలియజేయవచ్చని పేర్కొన్నారు.

తెలుగు క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని జి.టి.రోడ్డులో ఉన్న రామమందిరం వద్ద విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో హిందూ దైనందిన క్యాలెండర్‌ను అయ్యప్ప సేవా సంఘం అధ్యక్షుడు ట్రాఫిక్‌జామ్ శ్రీను గురుస్వామి సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర మందిర అర్చక పురోహిత్ ప్రముఖ్ సింహాద్రి ఫల్గుణరావు, జిల్లా అధ్యక్షుడు లోకనాథం ఆనందరావు, కార్యదర్శి శ్రీరంగం మధుసూదనరావు, హార్దిక టోలి సభ్యులు ఉమామహేశ్వర రెడ్డి, ప్రకండ భజరంగదళ్ సంయోజక్ కుప్పిలి గజపతి, లావేటి అన్నారావు, సీరపు రమణ పాల్గొన్నారు.

తప్పుడు ఫిర్యాదులు మానుకోవాలి



మాట్లాడుతున్న అంబేద్కర్ ఇండియా మిషన్ నాయకులు

శ్రీకాకుళం: దళితుల ఆశాజ్యోతి, సీనియర్ ఐపీఎస్ అధికారి పి.వి.సునీల్‌కుమార్‌పై కేంద్ర ఎన్నికల ప్రత్యేక పరిశీలకుడు రామ్మోహన్ మిశ్రాకు టీడీపీ నేత వర్ల రామయ్య తప్పుడు ఫిర్యాదు చేయడంపై ఎఐఎం రాష్ట్ర యువ సైనిక్ కన్వీనర్ తైక్వాండో శ్రీను ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీకాకుళంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తరువాత సునీల్ కుమార్ సీఎం జగన్‌ను కలిసినట్లు నిరూపించగలరా అని ప్రశ్నించారు. దళితువాడలను ప్రత్యేక పంచాయతీలుగా చేస్తామని వైఎస్సార్ సీపీ మేనిఫెస్టోలో పెడితే టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలకు వచ్చిన నష్టం ఏంటని నిలదీశారు. దళితులకు రాజ్యాధికారం రాకూడదని టీడీపీ కోరుకుంటుందా అని ప్రశ్నించారు. దళిత ద్రోహిగా వర్ల రామయ్య మిగిలిపోతారని ధ్వజమెత్తారు. సమావేశంలో అంబేడ్కర్ ఇండియా మిషన్ జిల్లా నాయకుడు సుంకు రమణ, పురుషోత్తం రాంబాబు, ఆరుబరిక రాజు, నేతల అప్పారావు, పట్నాన మహేష్, శిర రాజేశ్వరి తదితరులు ఉన్నారు.

చేయూతనిచ్చి.. చేదోడుగా నిలిచి!



- చేతివృత్తిదారులకు అండగా జగనన్న చేదోడు పథకం
- ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున నాలుగేళ్లలో రూ.40 వేలు జమ
- జిల్లాలో 15,059 మందికి రూ.15.09 కోట్ల మేర లబ్ధి
- ఆనందంలో రజకులు, నాయీబ్రాహ్మణులు, టైలర్లు

అభివృద్ధి పథం సంక్షేమ రథం

పాతపట్నం: ఏళ్ల తరబడి ఆదరణకు నోచుకోని చేతి వృత్తిదారుల జీవితాల్లో రాష్ట్ర ప్రభుత్వం వెలుగులు నింపుతోంది. గత ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు జగనన్న చేదోడు పథకం కింద రజకులు, నాయీ బ్రాహ్మణులు, టైలర్లకు ఏడాదికి రూ.10 వేలు చొప్పున ఆర్థిక సాయం అందిస్తోంది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికార పగ్గాలు చేపట్టిన సమయంలో రెండేళ్లు కరోనాతో వివిధ ప్రాంతాల్లో కర్ఫ్యూ, లాక్‌డౌన్‌తో జనజీవనం స్తంభించిన సందర్భంలోనూ నిరాటంకంగా సాయం అందిస్తూ ఆసరాగా నిలిచింది. 2020 జూన్ 10న జగనన్న చేదోడు పథకాన్ని ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వం నాలుగు విడతల్లో జిల్లాలో 15,059 మంది లబ్ధిదారులకు బ్యాంకు ఖాతాల్లో రూ.15,059 కోట్లు జమ చేసింది. రజకులు వారి కుల వృత్తికి అవసమైన డ్రమ్ములు, ఇస్త్రీ పెట్టెలు, బొగ్గులు తదితర సామగ్రి.. టైలర్లు, నాయీ బ్రాహ్మణులు వారికి అవసరమైన మెటీరియల్‌ను కొనుగోలు చేసి ఆర్థిక స్వావలంబన సాధిస్తున్నారు.

కేటగిరీ	లబ్ధిదారులు	జమ చేసిన నిధులు
రజకులు	6,398	రూ.6,39,08.000
నాయీ బ్రాహ్మణులు	2,710	రూ.2.71,00.000
టైలర్లు	5,956	రూ.5,95,06,000

నియోజకవర్గాల వారీగా...

నియోజకవర్గం	లబ్ధిదారులు	జమ చేసిన నిధులు
ఆమదాలవలస	2,210	రూ.2,21,10,000
నరసన్నపేట	2,172	2,17,02,000
పలాస	1,340	1,34,00,000
ఇచ్ఛాపురం	1,610	1,61,00,000
ఎచ్చెర్ల	2,210	2,21,00,000
పాతపట్నం	1,590	1,59,00,000
టెక్కలి	1,808	1,80,08,000
శ్రీకాకుళం	2,235	2,23,05,000

పెట్టుబడి సమస్య తీరింది



గతంలో పండగ సమయంలో టైలరింగ్ సామగ్రి, ఇతర మిషనరీ కొనుగోలుకి పెట్టుబడి సమస్యలు ఉండేవి. అప్పులు తీసుకుని చేసే వాళ్లం. జగనన్న చేదోడుతో పెట్టుబడి సమస్య తీరింది. నాలుగేళ్లు ఏటారూ.10 వేలు నా బ్యాంకు ఖాతాలో పడుతోంది.

– మీసాల సింహాచలం, టైలర్, చాపర గ్రామం, మెళియాపుట్టి మండలం

వృత్తికి ప్రాణం పోశారు



నేను పాతపట్నంలో సెలూన్ షాపు నడుపుతున్నారు. నాయీ బ్రాహ్మణులు వృత్తిని వీడి చాలా మంది ఇతర పనులకు వెళ్తుతున్నారు. ఇలాంటి సమయంలో నాలుగేళ్లుగా అందిస్తున్న చేదోడు సాయం ఎంతో మేలు చేస్తోంది.

– మల్లెడ మురళీ, సీతారాంపల్లి, పాతపట్నం మండలం

ఆనందంగా ఉంది..



పాతపట్నం బస్‌స్టాండ్ వద్ద లాండ్రీ షాపు పెట్టి జీవనం చేస్తున్నాను. రజకులకు మదుపులకు ఇబ్బంది లేకుండా సీఎం చూసుకుంటున్నారు. ఏడాదికి రూ.10 ఖాతాలో జమవుతున్నాయి.

–గొరుశెట్టి సోమేష్, శివశంకర్ కాలనీ–4, పాతపట్నం

సంక్షేమాభివృద్ధే లక్ష్యంగా మేనిఫెస్టో



ఎచ్చెర్ల: పొన్నాడలో ఉపాధి వేతనదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

- ఎన్నికల ప్రచారంలో ఎంపీ బెల్లాన, ఎమ్మెల్యే కిరణ్

ఎచ్చెర్ల క్యాంపస్: మంచి చేసిన పార్టీకి ఓటెయ్యాలని విజయనగరం ఎంపీ, వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్ అన్నారు. ఎచ్చెర్ల ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గొర్లె కిరణ్‌కుమార్‌తో కలిసి సోమవారం పొన్నాడ, బొంతలకోడూరు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్ల వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో 99 శాతం హామీలు నిలబెట్టుకొని మళ్లీ ప్రజల ముందుకు వచ్చి ఓట్లు అడుగుతున్నామని చెప్పారు. మరింత అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా కొత్త మేనిఫెస్టో ప్రకటించినట్లు తెలిపారు. చంద్రబాబులా సూపర్ సిక్స్ పేరిట తప్పుడు హామీలు ఇవ్వలేదన్నారు. చంద్రబాబు, కూటమి పార్టీలకు ఓటు వేస్తే 2014–19 జన్మభూమి కమిటీల పాలన, విధ్వంస పాలన మళ్లీ వస్తుందన్నారు. ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పాలన అందించిన వైఎస్సార్ సీపీకే మళ్లీ ఓటు వేయాలని కోరారు. ప్రతి కుటుంబానికి అర్హత ఆధారంగా ప్రభుత్వ పథకాలు చేరాయని గుర్తు చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బల్లాడ హేమమాలినీ రెడ్డి, రెండు గ్రామాల సర్పంచ్‌లు నేతింటి యమున, పంచిరెడ్డి రాంబాబు, ఎంపీటీసీలు అల్లు తులసమ్మ, పప్పల రాజేశ్వరి, మాడుగుల జగదీష్, నాయకులు నేతింటి నీలం, సనపల నారాయణరావు, జరుగుళ్ల శంకరరావు, గుండ భాగ్యశ్రీ, ఎన్ని ధనుంజయ్, గొర్లె విజేయ్, నక్క కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



బొంతలకోడూరులో ఎన్నికల ప్రచారానికి హాజరైన ప్రజలు



జి.సిగడాం: టిడివలసలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కిరణ్

జి.సిగడాం: మండలంలోని నక్కపేట, టిడివలస, మెట్టవలస గ్రామాల్లో ఎమ్మెల్యే కిరణ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీకే పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు గేదెల మల్లిబాబు, టంకాల రామకృష్ణంనాయుడు, టంకాల సత్యనారాయణ, ఎంపీటీసీ గేదెల నారాయణరావు, డకర కృష్ణ, డకర రామకృష్ణ, నాయకులు డకర సురేష్‌కుమార్, టంకాల రాధానాయుడు, ఇల్లాక రాములు, లోలుగు సూరిబాబు, పొగిరి అప్పలనాయుడు, బైరెడ్డి విష్ణు తదితరులు పాల్గొన్నారు.

ఐదేళ్ల పాలనలో అందరికీ సంక్షేమ ఫలాలు



పెదగనగళ్లవానిపేటలో మంత్రి ధర్మాన ప్రసాదరావుకు స్వాగతం పలుకుతున్న పార్టీ శ్రేణులు

- ఎన్నికల ప్రచారంలో మంత్రి ధర్మాన ప్రసాదరావు

శ్రీకాకుళం రూరల్: ఏ ప్రభుత్వ హయాంలో చేయలేని అభివృద్ధిని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఐదేళ్ల పాలనలో చేసి చూపించామని మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. రూరల్ మండల పరిధిలోని ఇప్పిలి, కుందువానిపేట, బలివాడ, పెదగనగళ్లవానిపేట, జాలారిపేట, కనుగులవానిపేట గ్రామాల్లో సోమవారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మాన మాట్లాడుతూ పొరపాటున వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రాకపోతే ఆ ప్రభావం మన కుటుంబ సభ్యులపై పడుతుందన్నారు. పౌరుల ఇంటివద్దకే సంక్షేమ ఫలాలను అందించిన ఘనత ఒక్క వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఐదేళ్ల పాలనలో సంక్షేమాభివృద్ధి ఫలాలతో పాటు గ్రామ రూపురేఖలు మార్చామన్నారు. నిరుపేదలు సొంతిల్లు కట్టుకొని ఆనందంగా జీవనం సాగిస్తున్నారంటే కారణం ఈ ప్రభుత్వమేనన్నారు. మరోసారి మీరంతా జగన్ ప్రభుత్వానికి ఓటువేసి అధికారం ఇవ్వాలని కోరారు. చంద్రబాబు మోసపూరిత హామీలను నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. వలంటీర్ వ్యవస్థతో ప్రభుత్వం అరాచకాలకు పాల్పడుతోందన్న చంద్రబాబే ఇప్పుడు అధికారం ఇస్తే వలంటర్ వ్యవస్థ కొనసాగిస్తామని, జీతం రూ.10వేలు చేస్తామని చెప్పడం మోసపూరిత హామీ కాదా అనిప్రశ్నించారు. సినీ నటుడు పవన్‌కళ్యాణ్, చంద్రబాబు ఇద్దరూ పక్క రాష్ట్రాల్లో ఉంటూ రాజకీయాలు చేస్తున్న విషయం అందరికీ తెలిసిందేనన్నారు. కేవలం అధికారం కోసమే వీరంతా రాజకీయాలు చేస్తున్నారనీ, ఇలాంటి వారికి బుద్ధి చెప్పాలంటే మేలు చేసిన ప్రభుత్వానికి మరోసారి అధికారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రుప్ప దివ్య, అంబటి శ్రీనివాసరావు, చిట్టి జనార్ధనరావు, మూకళ్ల తాతబాబు, గంగు నరేంద్రకుమార్, లోలుగు శ్రీనివాసరావు, లోలుగు శివరామకృష్ణ, కరణం శ్రీనివాసరావు, ఇప్పిలి సత్యనారాయణ, గేదేల వెంకటరమణ, అలపాన అప్పయ్య, బలివాడ స్వరూప్, అలపాన శ్రీనివాస్, పెంట సాయి, సూరాడ సూర్యం తదితరులు పాల్గొన్నారు.



శ్రీకాకుళం రూరల్: ఎన్నికల ప్రచారంలో మంత్రి ధర్మాన ప్రసాదరావు



ప్రచారంలో పాల్గొన్న దివ్యాంగుడు

బరిలో నిలిచిన ఎమ్మెల్యే అభ్యర్థులు వీరే

శ్రీకాకుళం, ఎచ్చెర్ల నియోజకవర్గాలకు సంబంధించి ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు ఖరారయ్యారు. నామినేషన్ల ఉపసంహరణ ముగియడంతో అభ్యర్థులు, వారికి కేటాయించిన గుర్తులను అధికారులు సోమవారం ప్రకటించారు.

–శ్రీకాకుళం పాతబస్టాండ్/రణస్థలం

శ్రీకాకుళం నియోజకవర్గం

అభ్యర్థి	పార్టీ	గుర్తు
అంబటి కృష్ణారావు	కాంగ్రెస్	హస్తం
గుజ్జల సూర్యనారాయణ	బీఎస్పీ	ఏనుగు
గొండు శంకర్	తెలుగుదేశం	సైకిల్
ధర్మాన ప్రసాదరావు	వైఎస్సార్‌సీపీ	సీలింగ్ ఫ్యాన్
కారి లక్ష్మణ	పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా	ఫ్లూట్
పానిలి ప్రసాద్	భారత చైతన్య యువజన పార్టీ	రైతు(కిసాన్)
రాగోలు నాగశివ	జై భారత్ నేషనల్ పార్టీ	బ్యాటరీ టార్చ్

ఎచ్చెర్ల నియోజకవర్గం

అభ్యర్థి	పార్టీ	గుర్తు
ఈశ్వరరావు నడుకుదిటి	బీజేపీ	కమలం
కరిమజ్జి మల్లేశ్వరరావు	కాంగ్రెస్	హస్తం
గొర్లె కిరణ్‌కుమార్	వైఎస్సార్‌సీపీ	సీలింగ్ ఫ్యాన్
గంట్లాన రామారావు	బీఎస్పీ	ఏనుగు
కోనేటి నీలాచలం	పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా	ఫ్లూట్
బర్రి కొర్లయ్య	జై భారత్ నేషనల్ పార్టీ	బ్యాటరీ టార్చ్
ఎన్.ఈశ్వరరావు	ఇండిపెండెంట్	వజ్రం
గొర్లె కిరణ్‌కుమార్	ఇండిపెండెంట్	రబ్బర్ స్టాంప్
గొర్లె రాంబాబు	ఇండిపెండెంట్	స్టూల్
సువ్వారి రమ్య	ఇండిపెండెంట్	విజిల్

ప్రచారం..ముమ్మరం



గార: అంపోలు పంచాయతీ కోలపేటలో ఇంటింటా ప్రచారంలో వైఎస్సార్‌సీపీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు



శ్రీకాకుళం క్రైమ్: బ్యాంకర్స్ కాలనీలో ప్రచారం నిర్వహిస్తున్న తూర్పుకాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్



రణస్థలం: ఓటర్లతో మాట్లాడుతున్న విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, గొర్లె పరిమళ, పిన్నింటి రజిని



ఎచ్చెర్ల: ధర్మవరంలో ఉపాధి వేతనదారులతో మాట్లాడుతున్న సర్పంచ్ అల్లు కన్నబాబు

గ్రామాల్లో ప్రచారాలు ముమ్మరంగా సాగుతున్నాయి. పార్టీ అభ్యర్థులతో పాటు కుటుంబ సభ్యులు, బంధువులు, నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారానికి వెళ్లి గుర్తులను చూపిస్తూ తమకే ఓటు వేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. సోమవారం శ్రీకాకుళం, ఎచ్చెర్ల నియోజకవర్గాల వ్యాప్తంగా ప్రచారాలు హోరెత్తాయి.

– సాక్షి నెట్‌వర్క్



శ్రీకాకుళం రూరల్: మండల పార్టీ నాయకులతో పేరాడ తిలక్ సోదరుడు రమేష్‌కుమార్



శ్రీకాకుళం క్రైమ్ : మహలక్ష్మినగర్‌లో ఇంటింటా ప్రచారం చేస్తున్న మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ఎం.వి.పద్మావతి



శ్రీకాకుళం రూరల్: సానివాడలో ఉపాధి వేతనదారులతో మాట్లాడుతున్న రామ్‌మనోహర్‌నాయుడు

FORM C-2
(For Political Party to Publish in Website, Newspapers, TV)
Declaration about Criminal Cases

(As per the judgement dated 25th september, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011)

Name of the Political Party : YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY (Y.S.R.C.P)
Name of Election : APLA, 07-ETCHERLA
Name of State : ANDHRA PRADESH

			Pending Criminal Cases		Details about cases of conviction for criminal offences	
Sl. No.	Name of Candidate	Name of Constituency	Name of Court, case No. & Status of the case (s)	Section(s) of the Acts concerned and brief description of offence (s)	Name of Court & date (s) of order (s)	Description of offence(s) & punishment imposed
1	GORLE KIRAN KUMAR	07 ETCHERLA	JFCM Srikakulam 632/2011	U/S 143, 341, 188 R/W 34 IPC	NOT APPLICABLE	NOT APPLICABLE
2	GORLE KIRAN KUMAR	07 ETCHERLA	JFCM Srikakulam 636/2011	U/S 447, 379 R/W 34 IPC	NOT APPLICABLE	NOT APPLICABLE
3	GORLE KIRAN KUMAR	07 ETCHERLA	JFCM Srikakulam 637/2011	U/S 447,427,506 R/W 34 IPC	NOT APPLICABLE	NOT APPLICABLE

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election Concerned in place of name of Constituneny

Sd/- GORLE KIRAN KUMAR
ETCHERLA